# దుర్వాసనతో కంపు కొడుతున్న ములుగు

- పేరుకుపోతున్న వ్యర్థాలు
- కంపు కొడుతున్న వైనం
- దుర్వాసనతో స్థానిక ప్రజల ఇబ్బందులు
- వ్యర్థాల కారణంగా రోగాల బారిన పడుతున్న ప్రజలు





4

DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 07-05-2026

# బెట్టింగ్ మత్తు... భవిష్యత్ చిత్తు







ఆన్ లైన్ బెట్టింగ్ కేవలం ఒక ఆట కాదు అది ఒక తీవ్రమైన మానసిక వ్యసనమని ఈ మధ్యనే వెల్లడయ్యింది. "బెట్టింగ్ ఒక బిహేవియరల్ అడిక్షన్. ఇది డ్రగ్స్ లాంటిదే అంతకంటే ప్రమాదకరమైనది కూడా... డోపమైన్ హార్మోన్ ప్రభావం మనిషికి నియంత్రణ కోల్పోయేల" చేస్తుంది. మొదట సరదాగా ప్రారంభమయ్యే ఈ అలవాటు, క్రమంగా మెదడులోని రివార్డ్ సిస్టమ్ ను ప్రభావితం చేసి వ్యక్తిని పూర్తిగా దాని బానిసగా మారుస్తుంది.

హైదరాబాద్, మే 06, (డిడి9 వార్త)

## కాసినో యాప్స్.. లైవ్ బెట్టింగ్ రూపంలో

- డోపమైన్ హార్మోన్ ప్రభావం
- నియంత్రణ కోల్పోతున్న యువత
- ఐపీఎల్ సీజన్లో జీవితాలు నాశనం
- అప్పులు, అవమానాలు
- చివరకు ఆత్మహత్యలు
- చేతిలో కొంత డబ్బు...
- "ఒక్కసారి గెలిస్తే చాలు" అన్న ఆశ
- ఈ మూడు కలయికే యువతను నిశ్శబ్దంగా నాశనం చేస్తోంది.
- ఆన్ లైన్ బెట్టింగ్ అనే డిజిటల్ భూతం...
- జీవితాలను చీకటిలోకి నెడుతోంది
- మానసికంగా... ఆర్థికంగా దెబ్బతీస్తూ...
- చివరకు ప్రాణాలనే బలి తీసుకుంటోంది
- ఒకప్పుడు క్రికెట్ మ్యాచ్ లకే పరిమితమైన బెట్టింగ్... ఇప్పుడు ఫాంటసీ గేమ్స్...

2

## ఉపాధి అవకాశాల దిశగా
# మెగా జాబ్ మేళా



7

- యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం.
- టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి




3

- రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం.
- రైతును మరింత బలోపేతం చేసేందుకు రైతు వారోత్సవాలు

# బెట్టింగ్ మత్తు... భవిష్యత్ చిత్తు






## కాసినో యాప్స్.. లైవ్ బెట్టింగ్ రూపంలో

**ఆన్ లైన్ బెట్టింగ్ కేవలం ఒక ఆట కాదు అది ఒక తీవ్రమైన మానసిక వ్యసనమని ఈ మధ్యనే వెల్లడయ్యింది. "బెట్టింగ్ ఒక బిహేవియరల్ అడిక్షన్. ఇది డ్రగ్స్ లాంటిదే అంతకంటే ప్రమాదకరమైనది కూడా... డోపమైన్ హార్మోన్ ప్రభావం మనిషికి నియంత్రణ కోల్పోయేలా" చేస్తుంది. మొదట సరదాగా ప్రారంభమయ్యే ఈ అలవాటు, క్రమంగా మెదడులోని రివార్డ్ సిస్టమ్ ను ప్రభావితం చేసి వ్యక్తిని పూర్తిగా దాని బానిసగా మారుస్తుంది.**

**హైదరాబాద్,మే 06,(డిడి9 వార్త)**

బెట్టింగ్ లో చిన్న గెలుపులు మెదడులో డోపమైన్ విడుదలను పెంచి తాత్కాలిక ఆనందాన్ని కలిగిస్తాయి. అదే అనుభూతిని మళ్లీ పొందాలనే కోరికతో వ్యక్తి పదేపదే బెట్టింగ్ వైపు మొగ్గు చూపుతాడు. అయితే ప్రతి గెలుపు వెనుక అనేక ఓటములు దాగి ఉంటాయి. ఈ ఓటములు ఆర్థిక నష్టంతో పాటు తీవ్ర మానసిక ఒత్తిడిని కలిగిస్తాయి. నష్టాలను తిరిగి పొందాలనే ఆతృత మరింత ప్రమాదకర స్థితికి నెడుతుంది.ఈ వ్యసనం ఉన్నవారిలో ఆందోళన, నిరాశ, నిద్రలేమి వంటి సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులతో విభేదాలు, అప్పులు, సామాజిక అవమానాలు ఈ సమస్యను మరింత పెంచుతున్నాయి. చాలా సందర్భాల్లో బాధితులు తమ సమస్యను దాచిపెట్టడం వల్ల పరిస్థితి తీవ్రరూపం దాల్చుతోంది. బెట్టింగ్ అలవాటు ఉన్నవారిని తప్పుపట్టడం కంటే వారికి మానసిక సహాయం అందించడం ముఖ్యం. కౌన్సెలింగ్, థెరపీ ద్వారా ఈ వ్యసనం నుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. కుటుంబ సభ్యులు కూడా బాధితులకు అండగా నిలిచి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. బెట్టింగ్ ను కేవలం ఆర్థిక సమస్యగా కాకుండా, ఒక మానసిక ఆరోగ్య సమస్యగా చూడాల్సిన సమయం వచ్చిందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమాజం, ప్రభుత్వం, కుటుంబాలు కలిసి పనిచేస్తేనే ఈ ప్రమాదకర వ్యసనాన్ని అరికట్టగలమని వారు స్పష్టం చేస్తున్నారు.





- డోపమైన్ హార్మోన్ ప్రభావం
- నియంత్రణ కోల్పోతున్న యువత
- ఐపీఎల్ సీజన్లో జీవితాలు నాశనం
- అప్పులు, అవమానాలు
- చివరకు ఆత్మహత్యలు
- చేతిలో కొంత డబ్బు...
- "ఒక్కసారి గెలిస్తే చాలు" అన్న ఆశ
- ఈ మూడు కలయికే యువతను నిశ్శబ్దంగా నాశనం చేస్తోంది.
- ఆన్ లైన్ బెట్టింగ్ అనే డిజిటల్ భూతం...
- జీవితాలను చీకటిలోకి నెడుతోంది
- మానసికంగా... ఆర్థికంగా దెబ్బతీస్తూ...
- చివరకు ప్రాణాలనే బలి తీసుకుంటోంది
- ఒకప్పుడు క్రికెట్ మ్యాచ్ లకే పరిమితమైన బెట్టింగ్...ఇప్పుడు ఫాంటసీ గేమ్స్..
- ప్రతి మొబైల్ లోకి చేరింది,బెట్టింగ్ లో గెలుపు కేవలం "మాయ""నేను గెలుస్తా" అనే తప్పుడు నమ్మకం మరింత లోతులోకి లాగుతోంది.ఈ వ్యసనం ఒక్క వ్యక్తిని కాదు మొత్తం కుటుంబాన్ని దెబ్బతీస్తోంది
- బెట్టింగ్ ఒక బిహేవియరల్ అడిక్షన్
- ఇది డ్రగ్స్ లాంటిదే...
- అంతకంటే ప్రమాదకరం కూడా
- డోపమైన్ హార్మోన్ ప్రభావం...
- నియంత్రణ కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది






# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి

- రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దుష్టి సారించాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం.
- రైతును మరింత బలోపేతం చేసేందుకు రైతు వారోత్సవాలు.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

**డిడి9వార్త / పెద్దపల్లి మే 7:**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో బుధవారం రోజున నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నరని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. గతంలో పెసర్లు, జొన్నలు, కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధార పడుతున్నారని పేర్కొన్నారు. ఇది రైతులకు లాభదాయకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు. మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరే అన్న వారు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం చేస్తున్న పనులను చూసి, సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారన్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, ప్రస్తుతం ఆయిల్ ఫాంకు మంచి డిమాండ్ ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైసు మిల్లర్లను, అధికారులను ఒప్పించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కిలో కటింగ్ కూడా లేకుండా కొనుగోళ్లు జరిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పది నుంచి పదిహేను కిలోల కటింగ్లు చేస్తూ మిల్లర్లు, ప్రజాప్రతినిదులు కుమ్మక్కయ్యారన్నారు. ఆ సమయంలోను తాను రైతుల పక్షాన పోరాడడం జరిగిందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసిన పంటలను అమ్ముకోవటానికి వస్తే వారిని వంచించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతినని, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా తెలియజేస్తే పరిష్కారం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు మరియు పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన తేనుగు ముదిరాజ్ సంఘం కులస్తులు

**డిడి9వార్త / పెద్దపల్లి మే 7:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో తేనుగు ముదిరాజు కులస్తులు పెద్దమ్మ తల్లికి ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లికి పట్నాలు వేసి బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తేనుగు ముదిరాజ్ కులస్తులు మాట్లాడుతూ మేము మా కుటుంబ సమేతంగా ప్రతి ఏటా ఇష్ట కులదైవంగా భావించే పెద్దమ్మ తల్లికి ప్రతి ఏటా ప్రతి ఇంటిలో బోనం వండుకొని బోనం ఎత్తుకొని డప్పు చప్పులతో వాడ వాడల తిరుగుతూ అమ్మవారి గుడికి చేరుకొని అమ్మవారికి పట్నాలు వేసి, బోనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం అమ్మ భగవాన్ సేవా సమితి కార్యనిర్వాహకులు పెసర్ శంకర్ తన సొంత ఖర్చులతో అమ్మవారి మొక్కలు చెల్లించుకో



వడానికి వచ్చే భక్తులకు పండ్లు, చల్లటిమంచినీటి అందించడం జరిగిందని అమ్మ భగవాన్ సేవా సమితి కార్యనిర్వాహకులు పెసర్ శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తేలును ముదిరాజ్ కులస్తులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణిని కలిసిన

# నెలుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

**జనగామ మే 6(డిడి 9 వార్త )బ్యూరో**

- చెరువులోకి మురికినీటి విడుదలపై గ్రామ ప్రజల ఆందోళన



జనగామ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో నెలుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ గారు గ్రామ ప్రముఖులతో కలిసి మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణిని కలిశారు.

పట్టణ డ్రైనేజీ నీటిని గ్రామ చెరువులోకి విడుదల చేయడం, మెడికల్ వ్యర్థాలు పారవేయడం వల్ల గ్రామ ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ రైతులకు నష్టం జరుగుతోందని వివరించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటినే చెరువులోకి పంపాలని కోరారు.

ఈ విషయంపై చైర్పర్సన్, కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, VDC చెర్మన్ బత్తిని అశోక్ గౌడ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ గుర్రం బాలరాజు, నాయకులు జెగ్గం ఆనంద్, జిగురు ఉపేందర్, కొత్తకొండ గంగాధర్,యేనగందుల భాస్కర్, దుర్గయ్య పాల్గొన్నారు



# విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

- వార్తా కథనంతో సమస్య పరిష్కారం
- గ్రామాన్ని చేరుకున్న ఏఈ, లైన్మెన్, మరమ్మతు పనులు పూర్తి
- గ్రామాన్ని దత్తత తీసుకొని సమస్య లేకుండా చేయడం హర్షనీయం
- గ్రామ సర్పంచ్ రాజేశ్వరి కుమార్
- నర్సింగాపూర్ ఉప సర్పంచ్ గొర్రె ఓదెలు

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపురం మండలం నర్సింగాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించిన అధికారులకు గ్రామ సర్పంచ్ రాజేశ్వరి కుమార్, ఉప సర్పంచ్ గొర్రె ఓదెలు, గ్రామస్తులు దిగిన సమ్మయ్య తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ములుగు డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తమ గ్రామాన్ని దత్తత తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వారు తెలిపారు. పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు (లైన్మెన్ కృష్ణకర్, ఏఈ రమేష్) లు వెంటనే గ్రామానికి చేరుకొని సమస్యను పరిష్కరించినందుకు వారికి గ్రామస్తులు తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



# ఆర్థిక సహాయం అందించిన మాజీ మేడారం డైరెక్టర్ తండ రమేష్

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన అంతర్గాం శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి,25 కేజీ ల బియ్యం,కొంత ఆర్థిక సహాయాన్ని అందించిన మేడారం మాజీ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్ ఈ కార్యక్రమంలో రాజయ్య,సాంబయ్య, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# పాలెం వాగు ప్రాజెక్ట్ నీటిలో గుర్తు తెలియని మృతదేహం..

**మే06 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం పాలెం ప్రాజెక్టు రిజర్వాయర్లో బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం నీటిపై తేలియాడుతూ కనిపించింది. ప్రాజెక్టు సమీపంలోని రాచపల్లి, మల్లాపురం గ్రామాల రైతులు, స్థానికులు ఈ విషయాన్ని గమనించి ప్రాజెక్టు సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. వెంకటాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గిరిజన మత్యకారుల పడవలు, గజ ఈతగాల్ల సహాయంతో మృతదేహాన్ని రిజర్వాయర్ నుంచి వెలికి తీశారు. మధ్య వయసుకుడిగా భావిస్తున్న మృతుడి ఆచూకీ, చిరునామా ఇంకా తెలియ రాలేదని పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని మృతదేహం గురించి ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే వెంకటాపురం పోలీస్ శాఖలు సంప్రదించాలని వారు కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ యువజన నాయకులు

**జనగామ మే 6(డిడి 9వార్త ) బ్యూరో**

వరంగల్‌లో ఘనంగా నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా నుంచి పాల్గొన్న బీఆర్ఎస్ యువజన నాయకులు రాకేష్ రెడ్డి, ఉల్లెంగుల సందీప్, సాయి, శ్రవణ్ కేటీఆర్‌ను పుష్పగుచ్ఛంతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ భేటీలో రాష్ట్రంలో రైతుల సమస్యలు, వ్యవసాయ రంగ అభివృద్ధి, బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. యువజన నాయకులు పార్టీ పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కేటీఆర్‌కు హామీ ఇచ్చారు.

కేటీఆర్ కూడా యువ నాయకులను అభినందిస్తూ, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతు సమస్యలపై చర్చలు మరింత వేగం పొందడంతో పాటు, పార్టీ శక్తివంతమైన సందేశం ప్రజల్లోకి వెళ్లినట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు.





## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండ:ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

- **అకాల వర్షంతో తడిసిన ప్రతి గింజను కొనుకోలు చేస్తాం.**
- **కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం.**

**డిడి9వార్త / రామగుండం మే 7:**
అంతర్గాం: రామగుండం నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడంతో బుధవారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అంతర్గాం మండలంలోని అంతర్గాం,టి టి ఎస్, పొట్యాల, మద్దిర్యాల, సోమనపల్లి, బ్రాహ్మణపల్లి, కుక్కల గూడూరు. గ్రామాల్లో పర్యటించి సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు నమోదు చేసి, రైతులకు తగిన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి నష్టాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందని నీటి సౌకర్యం..

- **చికిత్స కోసం వచ్చే రోగులకు తప్పని అగచాట్లు!**

**బోనకల్,మే 06,(డీడీ9 వార్త):**
మండల కేంద్రంలోని బోనకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటి సమస్య తీవ్రతరమైంది.గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలోని వాటర్ పంప్ మొరాయించడంతో రోగులు,వారి సహాయకులు మంచి నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,ఆసుపత్రికి వచ్చే రోగులకు, ముఖ్యంగా ప్రసూతి విభాగంలో ఉన్న గర్భిణీలకు, ఇన్‌పేషెంట్లకు అత్యవసరమైన వాటర్ అందక గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది ,పంప్ మరమ్మతు చేయకపోవడం వల్ల ఆసుపత్రిలోని కనీస పారిశుధ్య పనులు కూడా మందగించాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వసతులు కల్పించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, చిన్నపాటి సాంకేతిక సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా సంబంధిత జిల్లా వైద్యాధికారులు, స్థానిక పాలనా యంత్రాంగం వెంటనే స్పందించి ఆసుపత్రిలో వాటర్ పంప్‌ను బాగు చేయించాలని,తద్వారా రోగులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరుతున్నారు.






## ఏజెన్సీ చట్టాలు గౌరవించండి..

- **ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా అక్రమ భవనాలకు పర్మిషన్లు ఇవ్వద్దు...**
- **ఎంపీడీవో జమ్మిలాల్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన గొండ్వానా సంక్షేమ పరిషత్.**

**మే 06 డిడి9 వార్త వెంకటాపురం.**
ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలు విరుద్ధంగా గిరిజనేతరుల అక్రమ భవనాలకు పర్మిషన్లు ఇవ్వద్దని పూనెం సాయి డిమాండ్ చేశారు.బుధవారం గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరుల అక్రమ భవనాలకు అక్రమ పర్మిషన్లు ఇవ్వద్దని వెంకటాపురం ఎంపీడీవో జమ్మిలాల్ నాయక్ జీఎస్పీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ.5 వ షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో రోజురోజుకీ విచ్చలవిడిగా ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా అక్రమ భవనాలు నిర్మిస్తున్నారని,అక్రమ భవనాలకు అడ్డుకట్ట వేయాలని,ఏజెన్సీ చట్టాలకు గౌరవించాలను ఎంపీడీవోని కోరారు.పార్లమెంటు చట్టాలకి అధికారులే తూట్లు పొడుస్తున్నారనీ ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామకంఠం భూములను గిరిజనేతరులు ఆక్రమించుకొని,కొత్త నిర్మాణాలు చేస్తుంటే అధికార యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తుందా అని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదేననీ,5 వ షెడ్యూల్లో పార్లమెంటు చట్టాలైన 1/70. పిసా చట్టాలను అమలు చేయలేని అధికారులను మైదాన ప్రాంతాలకి బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కబ్జా చేసిన గిరిజనేతరులపై 6 ఏ.6బి,ఎస్టీఆర్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ ఉన్నారు.

## దుర్వాసనతో కంపు కొడుతున్న ములుగు

- **పేరుకుపోతున్న వ్యర్థాలు కంపు కొడుతున్నవైనం**
- **దుర్వాసనతో స్థానిక ప్రజల ఇబ్బందులు**
- **వ్యర్థాల కారణంగా రోగాల బారిన పడుతున్న ప్రజలు**
- **ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని మునిసిపల్ అధికారులు**
- **కలెక్టర్ గారు మీరైనా స్పందించరా !**
- **ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు**







**డీ డీ 9 వార్త, ములుగు :**
ములుగు జిల్లా కేంద్రంలో డ్రైనేజీ నిర్వహణ సక్రమంగా చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. ఈ దుర్వాసన ఫలితంగా ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారు. కంపు కొడుతున్న వ్యర్థాల కారణంగా ప్రజలు రోగాల బారిన పడడమే గాక ఆర్థికంగా నష్టపోతున్నారు. ములుగు మున్సిపాలిటీ అధికారులకు సైతం ఫిర్యాదు చేసిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. వివరాలలోకి వెళితే.., తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ములుగు జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి ఉన్నతాధికారులు కొలువై ఉంటారు. జిల్లా కేంద్రంలోని గొల్లవాడ లో ఉన్న కూరగాయల మార్కెట్ పరిధిలో డ్రైనేజీ తొలగించక మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కూరగాయల మార్కెట్ పరిధిలో కూరగాయలు విక్రయించడమే గాక మాంసము, చేపలు, చికెన్ విక్రయాలు విరివిగా జరుగుతాయి. ఈ క్రమంలో ఏర్పడిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన సిబ్బంది వాటిని పక్కనే ఉన్న డ్రైనేజీలో పడవేయడం వల్ల పేరుకుపోతున్నాయి. ఈ వ్యర్థలతో పాటు తాగి పడేసిన ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు పేరుకుపోవడం వల్ల మోరీల వద్ద అడ్డుగా ఏర్పడి మురికి నీటిని వెళ్లకుండా అడ్డుకుంటున్నాయి. దీనితో పేరుకుపోయిన మురికి నీరు వ్యర్థాలు కలిసి కుళ్ళిపోయి దుర్వాసన వెలువడుతుంది. మార్కెట్ కు వచ్చే ప్రజలు, మార్కెట్ చుట్టూ ఉండే స్థానికులు దుర్వాసన ఫలితంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యర్థాలను తొలగించాలని మునిసిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి, మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లినప్పటికీ స్పందించడం లేదని ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి నాగరాజు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి డ్రైనేజీ ని శుభ్రపరిచి ప్రజలకు మేలు చేయాలని స్థానికులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# టీ ఎన్ టీ యూ సి, ఆధ్వర్యంలో కార్మిక బాట

**డిడి9వార్త / రామగుండం మే 7:**



సింగరేణి కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా జీడీకే,1 ఇన్క్లైన్లో టిఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక బాట కార్యక్రమం లో పెండింగ్ సమస్యల పరిష్కారం తక్షణం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ ఆర్ జి .1 ఏరియాలో నీ అర్జీ వన్ ఇంక్లైన్ లో కార్మిక బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్మికులు తమ సమస్యలను టిఎన్టియుసి నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రధానంగా గని పైన కార్మికుల కు పనిచేయునటువంటి స్థలాలలో పనిచేయుటకు సరియైన టువంటి పనిముట్లు డ్రిల్ రాడ్స్ డ్రిల్ బిట్స్ ట్రాక్ ఎక్స్టెషన్ లైన్లో కొట్టుటకు కీలాలు ఇవ్వడం లేదు గ్రాండింగ్ పట్టుట కొరకు గ్రైండింగ్ రౌతులు అండర్ గ్రౌండ్ లో త్రాగుటకు సరైన టువంటి మంచినీటి సరఫరా మ్యాన్ రైడింగ్ కొరకు శాశ్వత పరిష్కారం చేయటం లేదని టబ్ రిపేరింగ్ సెక్షన్ లో సరియైన మ్యాన్ పవర్ ఇవ్వడంలేదని అలాగే ఆరోగ్యం బాగోలేక మూడు సంవత్సరాల ముందే మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు మెడికల్ బోర్డు కు పిలిచి మెడికల్ అండ్ ఫిట్ చేయడం లేదని వారసత్వపు ఉద్యోగాలు ఇక కాంట్రాక్టు బేస్ మీద ఇవ్వబడతాయని వారసత్వపు ఉద్యోగాలు ఉండవని సీఎండి, చెబుతున్నారని కార్మికులు టిఎన్టియుసి నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది ప్రధానంగా సింగరేణిలో కార్మికులు పూర్తి సర్వీసు చేసి పదవి విరమణ చేసిన రోజున తమకు రావలసిన టెర్మినల్ బెనిఫిట్స్ ఇవ్వడంలేదని గ్రాడ్యుటీ డబ్బుల కొరకు తమకు రావలసిన పెన్షన్ కొరకు సీఎం పిఎఫ్ ఆఫీసుల చుట్టూ తిరగవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు పెండింగ్లో ఉన్న సమస్యలు ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ లేబర్ కోడ్ల రద్దు పెరికాస్ పై ఇన్కమ్ టాక్స్ మారు పేర్ల సమస్య సొంత ఇంటి పథకం మెడికల్ బోర్డు నిర్వహణ కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా ఫస్ట్ కేటగిరి వేతనాలు పరుగు పందెం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు నూతన బొగ్గు గనులు ప్రారంభం పెరిగిన ధరలకు అనుగుణంగా రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి సిపిఎంఆర్ఎస్ అధికారులకు 25 లక్షలు కట్టి ఇవ్వడం జరుగుతుంది అలాగే రిటైర్డ్ కార్మికులకు భార్యా భర్తలకు 8 లక్షల రూపాయలు కాకుండా వీరికి కూడా అధికారుల మాదిరిగా 25 లక్షలు కట్టి ఇవ్వాలి పదవ వేతన ఒప్పందంలో 10 లక్షల గ్రాడ్యుటీపై సీలింగ్ ఎత్తివేసి అధికారులకు 20 లక్షలు కట్టి ఇస్తున్నారు కార్మికులకు కూడా అధికారులకు ఇచ్చిన మాదిరిగా 25 లక్షలు కత్తి ఇవ్వాలి 11వ వేతన కాల పరిమితి ముగియనున్నందున వెంటనే 12వ వేతన ఒప్పందం అమలు చేయాలి అనేక పెండింగ్ సమస్యలు ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవడం లేదని కార్మిక బాట కార్యక్రమంలో కార్మికులు టిఎన్టియుసి ,నాయకుల దృష్టికి తీసుకువచ్చారు ఈ విషయాలపై జిఎం,సీఎన్ఎండి, తక్షణమే పరిష్కరించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని టిఎన్టియుసి నాయకులు తెలిపారు. లేనియెడల సమస్యల పరిష్కారం కోసం కలిసివచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని అవసరం అయితే సమ్మె నోటీసు కూడా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టి మణిరామ్ సింగ్ ఎస్సీ ఎల్ యు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి టిఎన్టియుసి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు, టిఎన్టియుసి సీనియర్ నాయకులు గద్దల నారాయణ,ఎస్సీ ఎల్ యు ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, కోశాధికారి కొండి శ్రీనివాస్, పార్లమెంట్ ప్రచార కార్యదర్శి సుందిళ్ళ స్వామి, రాజబాబు. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ పంపిణీ అవకతవకల పై విచారణకు వచ్చిన రాష్ట్ర హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్..

**మణుగూరు. మే 6**
**(డి డి 9వార్త )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు సింగరేణి కాలరీస్ కంపెనీ కోఆపరేటివ్ ఏజెన్సీ ద్వారా సింగరేణి కార్మికులకు అందవలసిన హెచ్. పి గ్యాస్ సిలిండర్ లు లెక్క పత్రం లేకుండా పక్కదారి పట్టడం దానివల్ల ఏరియాకు గ్యాస్ సరఫరా నిలుపుదల చేయడంతో ఏరియా కార్మికులు, అధికారులు పడుతున్న ఇబ్బందుల పై మణుగూరు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ యాజమాన్యం స్పందించిందని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. బుదవారం నాడు హిందుస్థాన్ పెట్రోలియం తెలంగాణ రాష్ట్ర సేల్స్ అధికారి పవన్ మణుగూరు సింగరేణి హెచ్. పి గ్యాస్ ఏజెన్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. హెచ్.పి గ్యాస్ సరఫరా సక్రమంగా లేక ఏరియా సింగరేణి కార్మికులు, అధికారులు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ఆయనకు వినతి పత్రం రూపంలో పొందుపరచి అందజేశారు. ఏరియాకు నిలుపుదల చేసిన గ్యాస్ సిలిండర్ల సరఫరాను సక్రమంగా కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్యాస్ సంక్షోభం లేని సమయంలో 21 రోజులకే గ్యాస్ బుక్ చేసుకునే విధానం సింగరేణి కార్మికులకు ఉండేదని దానిని 45 రోజులకు మార్పు చేయడం వల్ల సింగరేణి కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా సింగరేణి యాజమాన్యం ద్వారా వచ్చే సబ్సిడీ నష్టపోయే ప్రమాదం ఉందని పాత పద్ధతిలోనే గ్యాస్ బుకింగ్ అవకాశం కల్పించాలని కోరారు. పాత పద్ధతిలోనే గ్యాస్ సిలిండర్ లు గోడౌన్ దగ్గర ఇచ్చే విదంగా సింగరేణి సంబంధిత అధికారులతో మాట్లాడాలని తెలిపారు. మణుగూరు ఏరియా గ్యాస్ పంపిణీ గాడిలో పడే వరకు సింగరేణి రెగ్యులర్ కార్మికుడిని ఒకరిని గ్యాస్ గోడౌన్ దగ్గర కార్మిక సేవలకు అందుబాటులో ఉండే విధంగా సింగరేణి అధికారులతో మాట్లాడాలని తెలిపారు. ప్రత్యామ్నాయంగా అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ సిలిండర్ లు పొందుతున్న సింగరేణి కార్మికులందరికీ క్యాష్ మెమో రిసిప్ట్ లు మణుగూరు సింగరేణి గ్యాస్ ఏజెన్సీ వారికి పంపించాలని తెలిపారు. ఆన్లైన్ పేమెంట్ ద్వారా గ్యాస్ బుక్ చేసుకున్న సింగరేణి కార్మికులు,అధికారులు సుమారు 65 మంది వరకు ఉన్నారని వారు కట్టిన పేమెంట్లను అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ వారికి బదలాయించి వారందరికీ గ్యాస్ పంపిణీ చేయాలని కోరారు. సింగరేణి క్యాంటీన్ లకు, ఆసుపత్రికి కమర్షియల్ సిలిండర్లు అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ వారు అందించే విదంగా చొరవ చూపాలని తెలిపారు. మణుగూరు ఏరియా కు నిలుపుదల చేసిన గ్యాస్ సరఫరా పంపిణీ సరఫరా సక్రమంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియచేశారు. టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి పై ఆయన సానుకూలంగా స్పందించారని, ఆన్లైన్ ద్వారా క్యాష్ పేమెంట్ కట్టిన వారికి గురువారం నుంచి అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ సరఫరా పంపిణీ చేస్తామని, అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా క్యాష్ పేమెంట్ రిసిప్ట్లు గోడౌన్ దగ్గరకు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా కు హెచ్ పి గ్యాస్ సరఫరా గాడిలో పడడానికి మరో 20 రోజుల వరకు సమయం పడుతుందని ఇటీవల సుమారు 620 హెచ్ పి గ్యాస్ సిలిండర్ లు ఎలాంటి లెక్క పత్రం లేకుండా మణుగూరు ఏరియా సేల్స్ నిర్వాహకులు పక్కదారి పట్టించినట్టు విచారణలో వెల్లడి అయిందని నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా జరిపినందుకు గాను సింగరేణి కాలరీస్ కంపెనీ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ వారికి సుమారు 8 లక్షల రూపాయల వరకు ఫైన్ విధించడం జరిగిందని, ఆ ఫైన్ సంబంధిత అధికారులు చెల్లించిన తర్వాత మణుగూరు సింగరేణి ఏరియా కు హెచ్.పి గ్యాస్ సరఫరా సక్రమంగా జరుగుతుందని అధికారి తెలిపినట్టు ఆయన తెలియచేశారు. రిజిస్ట్రేషన్ నెంబర్ లు పొంది గ్యాస్ సరఫరా లేక ఏరియా అధికారులు, కార్మికులు పడుతున్న ఇబ్బందులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోరిన పిదప అందుకు స్పందించిన తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ పవన్ అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ కి గ్యాస్ రిజిస్ట్రేషన్ లను బదలాయించి గ్యాస్ కొరతను తీర్చడమే కాకుండా మణుగూరు ఏరియా కు తనిఖీకి వచ్చి సమస్యకు పరిష్కార మార్గం చూపినందుకు గాను ఏరియా టి బిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరు సింగరేణి సంస్థ ప్రగతి కోసం కష్టించి పనిచేసే కార్మిక వర్గం కోసం ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ ఉపాధ్యక్షులు నాగెల్లి వేంకటేశ్వర్లు చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబార్ రాజశేఖర్, బ్రాంచి నాయకులు జంగం రాజ్ కుమార్, బొద్దుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి....

- **వరి ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి.**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్.**

**మే 06 డిడి9 వార్త వెంకటాపురం.**

అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి అని, వరి ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సి పి ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలో కొప్పుల రఘుపతి అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుకోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం, కటింగ్ లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవడం సాధ్యం కాదని రైస్ మిల్లర్లు లారీలను ఆపడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. 3 నుండి 6 కే జి ల వరకు కటింగ్ కు ఒప్పుకుంటేనే దిగుమతి చేసుకునే పద్ధతిని మిల్లర్లు అనుసరిస్తున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎపుడో 20 రోజుల క్రితం సెంటర్లో పోసిన ధాన్యం నేటికి మిల్లుకు వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. ఇపుడు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతుంది అన్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ధాన్యం కాంట అయిన తర్వాత రసీదు ఇవ్వాలని,ప్రతి సెంటర్లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా మొక్క జొన్న పంట కొనుగోలు వెంటనే చేపట్టాలని, అదనపు కొనుగోలు కేంద్రాలు అన్నారు. ఈ సమావేశంలో సీపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి, రత్నం రాజేందర్, గ్యానం వాసు, ఎండి దావూద్, చిట్టిబాబు పాల్గొన్నారు.




# భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

- **కార్మికుల సంక్షేమ పథకాలపై సహాయ అధికారి వినోద**

**డీ డీ 9 వార్త, ములుగు :**

అర్హత కలిగిన భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని కార్మికుల సంక్షేమ పథకాల సహాయ అధికారి వినోద అన్నారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో కార్మిక సంఘం నాయకులు మరియు కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన కార్మికులు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సిఎస్సి హెల్త్ క్యాంప్ ద్వారా గుర్తింపు పొందిన కార్మికులందరికీ ఉచితంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు భవన నిర్మాణ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శ్యాంసుందర్ మరియు రొంటల రవి అన్న బోయిన శ్రీను హెల్త్ క్యాంప్ సిబ్బంది, సాంబయ్య, ప్రభాకర్, నరేందర్, మొగిలి, రవి కుమార్, కమలాకర్, అనూష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బోనకల్ మధిర మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు కానున్నా ఎంపీ రఘురాం రెడ్డి

- **ఎంపీ నిధులతో రూ.52 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపనలు**
- **కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆహ్వానం**



**బోనకల్,మే 06,(డీడీ9 వార్త):** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నేడు బోనకల్,మధిర మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు.ఎంపీ నిధులు రూ. 52 లక్షల వ్యయంతో ఆయా గ్రామాల్లో చేపట్టిన 12 సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ముందుగా బోనకల్ మండలంలో

ఉదయం 9:30 గంటలకు తూటికుంట్లలో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేయడంతో ఎంపీ పర్యటన ప్రారంభం కానుంది. అనంతరం 9:45 గంటలకు ముష్టికుంట్లలో రూ.5 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభిస్తారు.10 గంటలకు చిరునోములలో రూ.4.50 లక్షల పనులకు,10:30 గంటలకు పెద్దబీరవల్లిలో రూ.4 లక్షల పనులకు,11 గంటలకు చిన్న బీరవల్లిలో రూ.4.50 లక్షల పనులకు, 11:30 గంటలకు రాపల్లిలో రూ.4 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. ఉదయం 10:15 గంటలకు బోనకల్ కేంద్రంలో రూ.5 లక్షలతో పూర్తి చేసిన రోడ్డును ఎంపీ ప్రారంభించనున్నారు.మధ్యాహ్న భోజన విరామం అనంతరం సాయంత్రం 4గంటలకు మధిర మండలంలోని వంగవీడులో రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తారు.4:30 గంటలకు సిరిపురంలో రూ.5లక్షల పనులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6గంటలకు నిధానపురంలో రూ.5 లక్షలతో పూర్తి చేసిన రోడ్డును ప్రారంభించి,చివరగా 6:30 గంటలకు రాయపట్నంలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.



# జగన్నాధపురంలో బెల్ట్ షాపుల జోరు...గ్రామస్థుల ఆందోళన

**వాజేడు, మే 6 (డీడీ9 వార్త):** ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాధపురం గ్రామంలో అక్రమ బెల్ట్ షాపులు పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, దీనివల్ల యువత మద్యానికి బానిసలవుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.

బెల్ట్ షాపుల కారణంగా గ్రామంలో తరచూ గొడవలు, అశాంతి వాతావరణం నెలకొంటోందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. పరిస్థితి అదుపు తప్పే స్థితికి చేరుకుందని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ క్రమంలో గ్రామస్థులు వాజేడు పోలీస్ స్టేషన్ ఎస్సై జక్కుల సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. జగన్నాధపురం గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని, యువత భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రసుల చెంటమ్మ, పుష్ప, వెంకటి, లేగల పేదబాబు, ఇల్లేందుల పక్కిర్, మాడుగుల జ్యోతిప్రసాద్, సోమిడి సత్యం, దేవయ్య, రాజు, నాగేష్, ఓంకార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ బాబా సోనియా బేగం కు జై అంటే డబ్బులు రాలుతాయా

- **మంత్రి కొండా సురేఖ సమాధానం చెప్పాలే**
- **డా జాడి రామరాజు నేత**



**డీ డీ 9 వార్త, ములుగు :** మే 6 బుధవారం రోజున ములుగు జిల్లా కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ హన్మకొండ లో జరుగుతున్నా రైతు మేళా లో జై శ్రీరామ్ అంటే డబ్బులు రాలుతాయా అని మాట్లాడి హిందువుల మనో భావాలను కించపరిచే విదంగా మాట్లాడితే బాగుండదని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ బాబా సోనియా బేగం జై అంటే డబ్బులు రాలుతున్నాయా లేదా కొండా సురేఖ చెప్పాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన రైతు మేళా కు వచ్చి రైతులకు ఇచ్చే పని ముట్లను సబ్సిసిటి గురించి అహగాహన సదస్సు నిర్వహించడం మంచిదే కానీ వచ్చిన రైతులకు కాంగ్రెస్ నాయకులు ఏమి సందేశం ఇస్తున్నారో కాంగ్రెస్ నాయకులకు తెల్వక నోటికి వచ్చింది మాట్లాడమే మంత్రి లక్ష్యం అనుకుంటూ ఉన్నారని అన్నారు. అదేవిదంగా దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి గా మాట్లాడే ముందు అలోచించి మాట్లాడాలి కానీ అహంకారం తో నైతిక విలువలు లేకుండా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ ని హిందువులు భూస్థాపీతం చేస్తారని అన్నారు. అదేవిదంగా భారత దేశ ప్రధాన మంత్రి తెలంగాణ కు రావడన్ని కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ మంత్రులు జిర్ణించుకోలేక పోవడం బాధాకరం అన్నారు. అదేవిదంగా బీజేపీ కేంద్రం లో అధికారం లోకి వచ్చిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రం లో గల్లీ గల్లీ కి రోడ్లు స్మశాన వాటిక లు మహిళ లకి ఉజ్వలా గ్యాస్ రైతులకు సంత్సరానికి 8000రూపాయలు ఇచ్చిన చరిత్ర బీజేపీ ప్రభుత్వం దే అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ నాయకులు అధికారం లోకి రావడానికి మహిళ లకి 2500రూపాయలు తులం బంగారం నిరుద్యోగ భృతి 4016 రూపాయలు ఇచ్చిన చరిత్ర ఉన్నదా అన్నారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఢిల్లీ వెళ్లి దేశ ప్రధాన మంత్రి ని కలువకుండా ఆదేశాలు జారీ చేసే అధికారం మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రులకు ఎమ్మెల్యే లకు ఉన్నదా అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ నాయకుల కు మంత్రులు అవినీతి అక్రమాలు చెయ్యడం తప్పా అభివృద్ధి ఎక్కడ చేశారో చూపిస్తారా అన్నారు. కేంద్రం లో బీజేపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి ఉచితంగా బియ్యం పీఎం విశ్వకర్మ లోన్స్ ముద్ర లోన్స్ ఇచ్చిన చరిత్ర బీజేపీ ప్రభుత్వం దే అన్నారు. అదే విదంగా ఇప్పటికైనా కొండా సురేఖ లాంటి మంత్రులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ భూస్థాపీతం హిందువులే చేస్తారని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. జాడి రామరాజు నేత అన్నారు.





# గ్రామస్తుల సంకల్పం పోచమ్మ గుడి నిర్మాణం

- **నర్సింగాపూర్ లో స్వచ్ఛందంగా గుడి నిర్మాణం**
- **పోచమ్మ గుడి నిర్మాణ దాత ఉపసర్పంచ్ గొర్రె ఓదెలు**
- **పోచమ్మ గుడి నిర్మాణ ఆర్గనైజర్ అల్లం ఓదెలు**
- **గ్రామస్తుల సహకారంతోనే పోచమ్మ గుడి నిర్మాణం**
- **నర్సింగాపూర్ సర్పంచి రాజేశ్వరి కుమార్**



**డి డి 9 వార్త, ములుగు :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల్ నర్సింగాపూర్ గ్రామంలో గ్రామస్తుల సంకల్పంతో పోచమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు రూపాయలు 5 లక్షల అంచనాతో ఆలయ నిర్మాణాన్ని స్వచ్ఛందంగా చేపట్టుకునేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు. గ్రామ ఉపసర్పంచి గొర్రె ఓదెలు పోచమ్మ గుడి నిర్మాణం స్వచ్ఛందంగా చేపట్టేందుకు సొంతంగా నిధులు వెచ్చించారు. పోచమ్మ గర్భ గుడి నిర్మాణం, కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తిగా వచ్చింది. ఆలయ నిర్మాణానికి వ్యవస్థాపక అధ్యక్షులుగా అల్లం ఓదెల వ్యవహరించగా గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ రాజేశ్వరి కుమార్ లు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో కుక్క ఇంటికి రూపాయలు 5000 చొప్పున విరాళాలు ప్రకటించారు. వీలైనంత త్వరలో పనులు సంపూర్ణంగా చేసి పోచమ్మ గుడిని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో

# రైతులకు అవగాహన కార్యక్రమం..

- **కిసాన్ క్రెడిట్ కార్డు (KCC) రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరిన బ్యాంకు అధికారులు.**



**మణుగూరు. మే 6 (డి డి 9వార్త)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో బుధవారం నాడు మండల వ్యవసాయ శాఖ, మరియు బ్యాంకర్ల సమక్షంలో PACS మణుగూరు మండల అధ్యక్షలు కుర్రి నాగేశ్వరావు అధ్యక్షతన రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో.. రైతులకు పంటల సాగు కోసం అవసరమైన ఆర్థిక సాయం గురించి అవగాహన కల్పించబడింది.రైతులు తమ భూమి విస్తీర్ణం మరియు సాగు చేస్తున్న పంటల ఆధారంగా కిసాన్ క్రెడిట్ కార్డు (KCC) రుణాలు పొందాలని అధికారులు కోరారు. ఈ రుణాలు రైతులకు తక్కువ వడ్డీతో సకాలంలో అందుబాటులో ఉండి, పంటల ఉత్పత్తి పెంపుకు ఎంతో దోహదపడతాయని వివరించారు. అలాగే రైతులు FPOs (Farmer Producer Organizations) మరియు PACS (Primary Agricultural Cooperative Societies) ద్వారా అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సంస్థల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, మార్కెటింగ్ సదుపాయాలు మరియు ఇతర మద్దతు సేవలు రైతులకు అందుతున్నాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, తమ వ్యవసాయ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు బ్యాంకర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి,మానిటరింగ్ ఆఫీసర్ దొడ్డ వెంకటేశ్వర్లు, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, డీసీసీబీ మేనేజర్ పిల్లి బాలరాజు, సూపెరవైజర్ చంద్రమౌళి, మణుగూరు PACS సిఈఓ కొంపెల్లి సునీల్,AEO లక్ష్మణరావు మరియు సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా

- యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం.
- టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు.
- మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు – 4 వేల ఉద్యోగ అవకాశాలు.
- పెద్దపల్లిలో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు.
- డీఈఈటీ ద్వారా యువతకు ఉద్యోగ అనుసంధానం – నమోదు కావాలని సూచన.



**డిడి9వార్త / పెద్దపల్లి మే 7:**

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లీ వద్ద గల వెంకటపద్మ ఫంక్షన్ హాల్‌లో బుధవారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గార్లతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నాలెడ్జ్ సెంటర్లు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా పెద్దపల్లిలో టాస్క్ (టాస్క్) రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందగా 261 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉపాధి పొందినట్లు పేర్కొన్నారు.నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, మంత్రి, ఎమ్మెల్యేల పట్ల గౌరవం ఉన్నప్పటికీ యువతకు తగిన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్, ఎంసీఏ, ఎంఏ మ్యాథ్స్, ఎంఏ ఫిజిక్స్ వంటి విద్యార్హతలు ఉన్నా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు సాధ్యం కాదని యువత గుర్తుంచుకోవాలని సూచించారు. ఈరోజు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొని 4 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ముందుకు వచ్చాయని, అయితే 1500 మంది మాత్రమే షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. గోల్డ్ మెడలిస్ట్‌లు అయినా సరే సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ లేకపోతే పరిశ్రమలకు పనికిరావని పేర్కొన్నారు. యువతకు తగిన నైపుణ్యాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ సెంటర్లు, టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొంటూ, ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు పెంచేందుకు భారీ పెట్టుబడులను తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనుకునే పెద్దపల్లి యువతకు స్కిల్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించడం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్ ) దేశంలోనే ప్రత్యేకమైన వేదికగా ఉందని, ఇందులో నమోదు చేసుకుంటే అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి తగిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేదికలో నమోదు కావాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. యువత నూతన సాంకేతికతలను ఆచరించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిస్తూ, యువత సంక్షేమం కోసం ప్రతి నిమిషం పనిచేసే ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు.ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...రెండు సంవత్సరాల క్రితం పెద్దపల్లిలో టాస్క్ (టాస్క్ ) స్కిల్స్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది యువత ప్రస్తుతం ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీల్లో అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందారని చెప్పారు. అలాగే పెద్దపల్లిలో వీహబ్ (వి హబ్ ) ను కూడా ఏర్పాటు చేసి, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈరోజు బుధవారం రోజున జరుగుతున్న మెగా జాబ్ మేళా కార్యక్రమం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు వేల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తున్నామని గుర్తు చేశారు. అప్పటి తెరాస పార్టీ నీళ్లు, నిధులు మరియు నియామకాలు అని చెప్పి అధికారం సాధించిన తర్వాత వాటిని మర్చిపోయి నిరుద్యోగులను మోసం చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రి పవర్ ప్లాంట్ నుండి వెలువడే కాలుష్యం వలన...

- తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు.
- తక్షణమే స్పందించి నివారణా చర్యలు చేపట్టాలి..
- లేని పక్షంలో న్యాయ పోరాటం ---- సామాజిక కార్యకర్త కర్నె రవి.



**మణుగూరు. మే 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు పినపాక మండలాల సరిహద్దులో నిర్మించిన బిటిపిఎస్ కర్మాగారం వల్ల తీవ్ర వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, తద్వారా పంటలు పండక రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని మణుగూరు అడ్వకేట్ సామాజిక కార్యకర్త కర్నె రవి డిమాండ్ చేశారు. రెండు మండలాల్లో తీవ్ర కాలుష్యం ఏర్పడుతుందని, గోదావరి నదీ జలాలు కాలుష్యం అవుతాయని, ఇండ్లలో బూడిద, దుమ్ము ధూళి పేరుకు పోతుందని గత కొన్ని రోజుల క్రితం మణుగూరు మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, బుధవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు బయ్యారం గ్రామంలో పర్యటించారు. దమ్మకపేట, చిక్కుడుగుంట, బయ్యారం గ్రామాలలో నెలకొన్న వాతావరణ పరిస్థితులను కర్నె రవి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు వివరించారు. గోదావరి నది జలాలు పశుపక్షాదులకు, జలచరాలకు, రైతాంగానికి తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని రవి అధికారులకు వివరించారు. సాంబాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన యాష్ ప్లాంట్ వల్ల గాలి వచ్చినప్పుడు బూడిద పైకి లేచి గ్రామంలోకి విస్తరించి,పిల్లలకు దుమ్ము చేరుతుందని ఫలితంగా ప్రజలకు శ్వాసకోశ, మరియు చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని, అయినప్పటికీ బీటీపీఎస్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. స్పందించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ అజయ్ ఈ విషయం పట్ల ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

# లక్ష్మీపురం లక్ష్యం.. ఆదర్శ గ్రామం వైపు ఐక్య అడుగులు

**గోవిందరావుపేట, మే 6 (డిడి9 వార్త):**

మండలంలోని లక్ష్మీపురం గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధిపై నిర్వహించిన సమావేశం గ్రామ ప్రజల్లో కొత్త ఆశలను నింపింది.

గత నాలుగు దశాబ్దాలుగా తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్న బాల వికాస్ సంస్థ లక్ష్మీపురం గ్రామాన్ని దత్తత తీసుకోవడం గ్రామ భవిష్యత్తుకు శుభసూచకంగా మారింది. గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ నిధులతోనే కాకుండా ప్రజల భాగస్వామ్యం, స్థానిక నాయకత్వం, ఐక్యస్ఫూర్తితో సాధ్యమవుతుందని సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా బాల వికాస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు రాజ్‌కుమార్, వినయ్ కుమార్, శంకర్ గ్రామ సమగ్రాభివృద్ధికి అవసరమైన కీలక అంశాలను వివరించారు. రాజకీయాలు, కులమత భేదాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ ఒక్కటై పనిచేస్తేనే స్థిరమైన మార్పు సాధ్యమని పేర్కొన్నారు. “గ్రామం మనది – బాధ్యత మనదే” అనే భావన ప్రతి ఇంటికీ చేరాలని పిలుపునిచ్చారు.

గ్రామ సర్పంచ్ లకవత్ జిమ్మిలాల్ మాట్లాడుతూ, బాల వికాస్ సంస్థ గ్రామాన్ని దత్తత తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి కుటుంబం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేలా కృషి చేస్తామని, గ్రామ పంచాయతీ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ ఎట్టి వెంకటేష్‌తో పాటు వార్డు సభ్యులు కూడా గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని వెల్లడించారు.

ఈ నెల 23న గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించి, గ్రామ భవిష్యత్ కార్యాచరణపై లోతైన ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక మైలురాయిగా భావిస్తున్నారు.

గ్రామ స్వరాజ్యం సాధనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని గ్రామ పెద్దలు, యువత, మహిళలకు పిలుపునిస్తూ మే 23న జరిగే సమావేశానికి భారీగా హాజరై గ్రామాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరుతున్నారు.

# కృష్ణమ్మ జలాల సాధనే లక్ష్యం

- రంగారెడ్డి - పాలమూరు గడ్డపై 'తెలంగాణ రక్షణ సేన' తొలి గర్జన
- ఈ నెల 8న జిల్లేడు చౌదరిగూడెంలో భారీ బహిరంగ సభ
- విజయవంతం చేయాలని చలసాని విష్ణుమూర్తి పిలుపు

**రాజేంద్రనగర్,మే 06 డిడి 9 వార్త**

గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ,ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడెం రైతు వేదిక వద్ద తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో భారీ 'ప్రాజెక్టు సాధన సభ'నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి చలసాని విష్ణుమూర్తి తెలిపారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలి నేతృత్వంలో జరిగే ఈ తొలి ఉద్యమ సభకు రైతులు,పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కళ్ల ముందే కృష్ణా జలాలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నా గత పాలకులు ఓట్ల రాజకీయం తప్ప ఈ ప్రాంత సాగు,తాగు నీటి గోసను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.జిల్లా అధ్యక్షుడు కప్పటి పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నుండి పెద్ద ఎత్తున జనం ఈ సభకు హాజరవుతున్నట్లు విష్ణుమూర్తి వెల్లడించారు.





## రైతును రాజును చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుంది

- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**గోవిందరావుపేట, మే 6 (డి డి 9 వార్త)**

రైతులను రాజులు చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులను రాజు చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఇందులో భాగంగానే రైతులకు ఎన్నడూ లేనటువంటి విధంగా రుణమాఫీ చేయడం జరిగిందని, వ్యవసాయ పెట్టుబడికి రైతు భరోసా కల్పిస్తున్నామని, వ్యవసాయ యంత్రాలపై ప్రత్యేక సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. రైతు వారోత్సవాలలో భాగంగా హనుమకొండ వేదికగా మూడు రోజులపాటు విస్తృత స్థాయి అవగాహన కల్పిస్తూ వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ వివరాలను తెలియపరుస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రైతులందరూ ఒకే రకమైన పంట సాగుపై ఆధారపడకుండా, భౌగోళిక పరిస్థితులు, ప్రజల డిమాండ్‌ను బట్టి పంటల సాగు మార్చాలని సూచించారు. వరి, పప్పుధాన్యాలు, పత్తి, పామాయిల్, కందులు, జొన్నలు వంటి రకరకాల పంటలు పండిస్తేనే సమతుల్యత ఉంటుందన్నారు. అధికారులు రైతులకు లాభం వచ్చే పంటలపై, కష్టం తక్కువ ఫలితం ఎక్కువ వచ్చే విధానాలపై, పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ పశువుల రవాణాపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు

**గోవిందరావుపేట, మే 6 (డిడి 9 వార్త)**

అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో గోవిందరావుపేట మండలంలో ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు.

పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో, ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో సోమలగడ్డ క్రాస్ వద్ద ఈ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసి వాహనాలపై విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఈ నెల 27న జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు.

చెక్‌పోస్ట్ వద్ద 24 గంటల నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. మూగజీవాలను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. పశువులను కబేళాలకు తరలించే ప్రయత్నాలు చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

అక్రమ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు...

- **మణుగూరు పట్టణంలో సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా..**



**మణుగూరు. మే 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు పట్టణంలో బుధవారం నాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం ముందు నిరసన మరియు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ కొరతతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకవైపు డీజిల్ లేక రైతాంగం ట్రాక్టర్లు నడపలేక పంటలకు ఇబ్బందులు జరుగుతున్నాయని, రవాణా వ్యవస్థ పూర్తిగా కుంటుపడి పోతూ ఉందని, లారీలకి ఇబ్బందికరంగా మారిందని, ప్రతి ఒక్క కుటుంబం వీటి మూలంగా ఏదో ఒక రూపాన సమస్యలు ఎదుర్కొంటున్నారని, మధ్య, పేద తరగతి కుటుంబాల వారు గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతుంటే కొంతమంది దళారులు మార్కెట్లో వీటిని సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆరోపించారు.

టు వీలర్ సామాన్యుడు పెట్రోల్ కొనుక్కుందాం అంటే కనీసం గంటల తరబడి పెట్రోల్ బంకుమందు నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వీటన్నింటిని పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు

ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అధికారులు మాత్రం గ్యాస్ , పెట్రోల్, డిజిల్ కొరత లేదని చెప్పూ చెబుతున్నారు, తప్ప ఆచరణలో వాటిని నివారించే చర్యలు ఏమాత్రం చేపట్టడం లేదని వారు ఆరోపించారు. మొన్నటి వరకు యుద్ధం పేరుతో గ్యాస్ దొరకడం లేదని కుంటి సాకులు చెప్పారని నేడు ఏమైందని ఉన్నటువంటి వాటిని బ్లాక్ మార్కెట్లలో అధిక రేట్లకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు తప్ప సామాన్యుడు బాధలు కష్టాలు తీర్చే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వీటిపై దృష్టి సారించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత నివారించి అందరికీ అందుబాటులో తెచ్చే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు మంగి వీరయ్య, సర్పంచ్ చిడెం ఉషారాణి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, వార్డు మెంబర్ నిరోష,,శ్రీ యాను, మాజీ సర్పంచ్ బాడిశ సతీష్ కార్యవర్గ సభ్యులు నోముల రవి కొత్తపల్లి సీతారాములు,

కన్నెబోయిన ప్రసాద్, కనీతి సత్యనారాయణ ,

గోపిశెట్టి శివయ్య, బోసెట్టి సంపత్, అడబాల ప్రవీణ్, బొగ్గు సంఘం కార్యదర్శి యాకూబ్ ,రంజిత్ రంగు ఆంజనేయులు, బాడిశ హనుమయ్య, విష్ణు, పల్లపు వెంకటేశ్వర్లు, అవినాష్ రెడ్డి, గడ్డి కొప్పులరాములు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా బోనకల్ పంచాయితీ కీలక అడుగు

- **7వ వార్డులో కొత్త బోర్ పాయింట్ ఏర్పాటు పనులకు శ్రీకారం**

**బోనకల్,మే06,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మరో ముఖ్యమైన చర్యగా,బుధవారం బోనకల్ గ్రామంలోని 7వ వార్డులో కొత్త బోర్ పాయింట్ ఏర్పాటు చేసి బోరింగ్ పనులను ప్రారంభించారు.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ముందుకు తీసుకెళ్లింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



శ్రీమతి బానోతు జ్యోతి కొండ,వార్డ్ సభ్యులు,వార్డ్ ఇన్‌చార్జులు,గ్రామ పెద్దలు పాల్గొని పనులను ప్రారంభించారు.బోర్ పాయింట్ వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, పనులు విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు.గ్రామంలో పెరుగుతున్న నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా కల్పించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ జ్యోతి తెలిపారు.గ్రామ అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం అత్యంత అవసరమని,అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఏడవ వార్డు సభ్యులు షేక్ మేరా సాహెబ్, మరిదు శేషు,ఉప్పర శ్రీను,గంగుల పుల్లయ్య, జరుపల శివకృష్ణ,అంతోటి రవి ప్రసాద్,షేక్ బాజీ, గద్దె రామారావు,గంగుల శ్రీను, ధారావత్ బాలకృష్ణ, మూ మూడవత్ శివ సాయి,గద్దె గోపి,అంతోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ చేపడుతున్న అభివృద్ధి పనులకు స్థానికులు అభినందిస్తూ,త్వరితగతిన పనులు పూర్తి చేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పొల్యూషన్ రహిత సమాజం కోసం ఈవీ వాహనాల వైపు అడుగులు

- **ఎస్ఎస్ఎస్ విద్యుత్ ద్విచక్ర వాహన షో రూం ప్రారంభం**

**బోనకల్,మే06,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలోని ఆళ్లపాడు రోడ్డులో సొసైటీ సముదాయంలో త్రిబుల్ ఎస్ విద్యుత్ ద్విచక్ర వాహన ప్రదర్శనశాలను పొన్నం వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాలుష్యం లేని వాహనాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదం చేస్తాయని ,శబ్ద కాలుష్యం కూడా లేకపోవడం వాటి ప్రత్యేకత అని పేర్కొన్నారు.

గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి,ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ,విద్యుత్ ఆధారిత వాహనాల వలన తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చని, పెట్రోలు,డీజిల్ కొరత పరిస్థితుల్లో ఇవి ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతలచెరువు కోటేశ్వరరావు,దొండపాటి నాగేశ్వరరావు,చెడే వెంకటేశ్వరరావు,గుండపనేని సుధాకర్ రావు,తేళ్లూరి రమేష్,కిలారు సురేష్, గుగులోతు నరేష్,గంగుల నాగయ్య,గుగులోతు నాగేశ్వరరావు,బండి వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్,గంగుల శ్రీనివాసరావు,నందమూరి సత్యనారాయణ,షో రూం నిర్వాహకులు షేక్ షీలార్, ఉప్పర శ్రీను,తెల్లాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.










# ఎమ్మెల్యే పాయం కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ..

- **నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు, పలు సేవా కార్యక్రమాలు..**
- **రక్తదాన శిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలు, అభిమానులు.**



**మణుగూరు. మే 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి జన్మదినం సందర్భంగా బుధవారం నాడు నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బూర్గంపాడ్,అశ్వాపురం,మణుగూరు మండలాల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై కార్యకర్తలు, మరియు అభిమానులతో కలిసి ఉత్సాహంతో,ఆనందంగా పాల్గొన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు ఎమ్మెల్యే సేవలను కొనియాడుతూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు ,కార్యకర్తలు పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు.ఆసుపత్రిలో,వృద్ధాశ్రమంలో పాలు, పండ్లు పంపిణీ చేశారు.మరికొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నేతలు,కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధరలు అదుపు చేయలేని 'దద్దమ్మ' ప్రభుత్వం

- **సీపీఐ నిప్పులు**
- **పెరిగే ధరలకు హద్దు లేదు - ఏలే పాలకులకు సిగ్గు లేదు**
- **మతం పేరుతో జనాన్ని పక్కదారి పట్టిస్తున్న బీజేపీ**
- **పానుగంటి పర్వతాలు**



**రాజేంద్రనగర్ మే 06 డిడి 9 వార్త**

దేశంలో నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఇది ఒక 'దద్దమ్మ' ప్రభుత్వమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెరిగిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలకు వ్యతిరేకంగా శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రగిరి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి,కార్పొరేట్ దోపిడీ వర్గాలకు కొమ్ముకాస్తోందని పర్వతాలు విమర్శించారు.

పెరిగే ధరలకు హద్దే లేదు, ఏలే పాలకులకు సిగ్గు లేదు, అంటూ ఆయన నినదించారు.అమెరికా, ఇజ్రాయెల్,ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాలను సాకుగా చూపిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని, అంతర్జాతీయ పరిణామాలను అడ్డం పెట్టుకుని ధరలను అదుపు చేయడంలో కేంద్రం చేతులెత్తేసిందని మండిపడ్డారు.ప్రజలు తమ సమస్యలపై తిరుగుబాటు చేయకుండా ఉండేందుకు బీజేపీ ప్రభుత్వం కులం, మతం మరియు 'జై శ్రీరామ్' నినాదాలతో పక్కదారి పట్టించే కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు చేయని మోదీ సర్కార్‌కు, ప్రజల కష్టాల కంటే రాజకీయ లబ్ధే ముఖ్యమని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి,మండల కార్యదర్శి నర్రగిరి,పార్టీ నాయకులు గిలకరాజు,శ్రీను,అనిత తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం సాకుతో పేదలను దోచుకుంటున్న కేంద్రం

- **బుద్వేల్ చౌరస్తాలో భారీ నిరసన - గ్యాస్,పెట్రో ధరల పెంపు నిర్ణయం పై నిప్పులు**
- **ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే మోదీ సర్కార్ అసలు రంగు బయటపడింది**
- **సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింహారావు ధ్వజం**




**రాజేంద్రనగర్ మే 06 డిడి 9 వార్త**

యుద్ధం పేరుతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలను సాకుగా చూపుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలను దోచుకుంటోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింహారావు మండిపడ్డారు. పెట్రోల్,డీజిల్ కొరతను నిరసిస్తూ,గ్యాస్ ధరల పెంపునకు వ్యతిరేకంగా రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని బుద్వేల్ చౌరస్తాలో సీపీఐ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహారావు, మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్రం తన ప్రతాపం చూపిస్తోందని విమర్శించారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒకేసారి రూ. రూ.993 పెంచడంతో అది రూ.3,100కి చేరిందని,ఇది చిన్న వ్యాపారుల నడ్డి విరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.గృహ అవసరాల గ్యాస్ మీద రూ.50,పెట్రోల్, డీజిల్‌పై రూ.5 పెంచేందుకు ఆయిల్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని,దీనివల్ల నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయని హెచ్చరించారు.రాష్ట్రంలో పంటల కోత సమయంలో డీజిల్ కొరత సృష్టించడం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని వారు పేర్కొన్నారు."ప్రభుత్వం నిల్వలు ఉన్నాయని చెబుతున్నా,బంకుల వద్ద ప్రజలు బార్లు తీరుతున్నారు. ప్రభుత్వ మాటలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన లేదని విమర్శించారు.అమెరికా సామ్రాజ్యవాద విధానాలకు మోదీ ప్రభుత్వం తలొగ్గుతోందని,ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఏ.రియాజ్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం,ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ మండల అధ్యక్షురాలు మునేశ్వరి,ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా,ఏఐవైఎఫ్ నాయకులు రాణి,నవీన్ కుమార్, పలువురు పాల్గొన్నారు

# ఉపాధిహామీ ఉద్యోగులు అందరూ ప్రమాద బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

- **పెద్ద బోయిన శ్రీనివాస్**
- **కంప్యూటర్ ఆపరేటర్ అకౌంట్స్ అసిస్టెంట్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు**



**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణ రాష్ట్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫిక్స్డ్ టెన్యూర్ ఎంప్లాయిస్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక భద్రత కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కుదుర్చుకున్న ప్రత్యేక ఒప్పందం ప్రకారం ప్రతి ఉపాధి హామీ ఫిక్స్డ్ టెన్యూర్ ఎంప్లాయ్ ఉద్యోగికి వారి వేతనం ఆధారంగా 40 లక్షల నుండి ఒక కోటి పది లక్షల వరకు ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారని ఉపాధి హామీ పథకం కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపినారు దీనికోసం ప్రతి ఎఫ్ టి ఉద్యోగి ఎలాంటి ప్రీమియం చెల్లించవలసిన అవసరం లేదని ఎస్బిఐ కార్పొరేటరీ శాలరీ ప్యాకేజ్ కింద ఈ యొక్క ప్రయోజనాన్ని అందిస్తుందని విధి నిర్వహణలో లేదా ఇతర ఏదైనా ప్రమాదం జరిగిన సదరు ఉద్యోగ కుటుంబానికి ఈ బీమా సౌకర్యం వర్తిస్తుంది కాబట్టి జిల్లాలోని ఉపాధి హామీ ఉద్యోగులు తమ సాలరీ అకౌంట్ ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోకి మార్పు చేసుకొని యొక్క బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఉపాధి హామీ ఉద్యోగులకు భారీ ప్రమాద సౌకర్యం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ మేడం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు పెద్ద బోయిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపినారు.

# సుడిబాక గ్రామంలో విషాదం..

- **బావిపూడిక తీస్తుండగా కుంగిపోయి వ్యక్తి మృతి**

**మే06 డిడి9 వార్త వెంకటాపురం.**

పాతబావి పూడిక తీస్తుండగా ఒక్కసారిగా కుంగిపోవడంతో పూడిక తీయడానికి బావిలోకి దిగిన వ్యక్తి అక్కడికక్కడే మృతి మృతి చెందడంతో సుడిబాక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.బుధవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం మరికాల గ్రామపంచాయతీ పరిధిలోని సుడిబాక గ్రామంలో మృతుని మేనత్త తాటి నర్సమ్మ ఇంటి ఆవరణలో ఉన్న పాత బావిని ముగ్గురు వ్యక్తులు పూడిక తీస్తున్న సమయంలో ఒక్కసారిగా కుంగిపోవడంతో పూడిక తీయడానికి బావి లోపలికి దిగిన తాటి నరసమ్మ మేనల్లుడు మడప ఆదినారాయణ బావి లోపల చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందాడు.పైన ఉన్న ఇద్దరు వ్యక్తులు కాపాడుదామని ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జెసిబి సహాయంతో మట్టిని తొలగించి బయటకు తీశారు.అయితే అప్పటికే అతడు మరణించినట్టు నిర్ధారించారు.అకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. అనంతరం మృతదేహాన్ని వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు . పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.మృతనికి పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారని స్థానికులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

